# నిత్యసత్యాలు



# నిత్య సత్యాలు

రోజూ ఒక శ్లోకం చదవండి.....
(ఆ రోజంతా ప్రశాంతంగా గడపండి)
బుర్రనిండా జ్ఞానం నింపుకోండి


సంకలనము - వ్యాఖ్యానము

**నాగినేని లీలా ప్రసాద్**



## విక్టరీ పబ్లిషర్స్

డోర్. నెం. 30-17-3ఎ, వారణాశివారి వీధి, సీతారాంపురం,
విజయవాడ- 520 002. ఫోన్ : 0866 - 2444156.

VICTORY

# నిత్య సత్యాలు

నాగినేని లీలాప్రసాద్
*జె.బి. నగర్, # 4-120/6*
*ఎ.సి.సి. (పోస్ట్), మంచిర్యాల*
*ఆదిలాబాద్ జిల్లా - 504209.*
*సెల్ : 9247335387*

© Ln.**I. Rama Kumar,** PMJF
Immadisetty Akkeswara Rao
Charitable Trust, Vijayawada.

ప్రథమ ముద్రణ : 2014

**వెల : రూ. 50-00**

**సోల్ డిస్ట్రిబ్యూటర్స్**

**శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో**
30-17-3A, వారణాశివారి వీధి,
సీతారాంపురం, విజయవాడ - 2.
**ఫోన్ : 0866 - 2444156**

**సాయి వెంకటేశ్వర బుక్ డిపో**
26-27-77, బాటా షోరూమ్ ఎదురు,
గాంధీనగర్, విజయవాడ - 520 003.
**ఫోన్ : (0866) 2570192, 2570309**

**సాయి వెంకటేశ్వర బుక్ డిపో**
ప్లాట్ నెం. 3, 103, 2-4-1085,
సాయిలక్ష్మి నికేతన్,
రామకృష్ణా హాస్పటల్ ఎదురువీధి,
కాచిగూడ కుమార్ థియేటర్ దగ్గర,
నింబోలి అడ్డ, హైదరాబాదు - 500027.
**ఫోన్ : (040) 65528228, 24653879**
**(ఫాక్స్) 24745257, సెల్ : 9346771314**

**మనవి :** మాచే ప్రచురించబడిన అన్ని రకముల పుస్తకములు అన్ని ప్రముఖ బుక్ షాపు లలోను, విశాలాంధ్ర మరియు ప్రజాశక్తి బుక్ హౌస్ అన్ని బ్రాంచి లలోను లభించును. లభించని యెడల మమ్ములను నేరుగా సంప్రదించగలరు. పుస్తకాలలో ఏవైనా లోపాలు, తప్పులు ఉన్నా తెలియచేసిన తదుపరిముద్రణలో సరిచేయగలం.ఏవిషయమైన **ramakumarimmadisetty@yahoo.com** మెయిల్‌కు తెలియ జేయవచ్చును. మీకు కావలసిన పుస్తకాలకు : **SBI online A/c. No. 32987503888 విక్టరీ పబ్లిషర్స్, విజయవాడ** పేరున జమచేసి, మీకు దగ్గర గల ట్రాన్స్‌పోర్టు వివరాలు తెలుపవలెను.

***Published by :* విక్టరీ పబ్లిషర్స్, విజయవాడ**

**We have made many efforts to present this book without errors. But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and omissions. If you bring them to our notice we shall correct them in our next edition. All disputes are subject to Vijayawada Jurisdiction only.**



## రోజుకో శ్లోకం చదువుకోండి....
## బుర్రనిండా జ్ఞానం నింపుకోండి....

అనేక నీతి శతకాల్లో వ్రాయబడిన అమృతగుళికల్లాంటి శ్లోకాలను వెదికివెదికి ఒక సూక్తిమాలగా గుదిగుచ్చబడిన గ్రంథమిది-

తన ఉపన్యాసాన్ని రక్తి కట్టించుకోవాలనుకునే ఉపన్యాసకుడుగాని, తన బోధనను పరిపక్వత చెందించుకొని ఎక్కువకాలం గుర్తుంచుకొనేలా చేయాలనుకొనే ఒక అధ్యాపకుడుగాని తన వ్యాసాన్ని సాటిలేని మేటిదిగా తీర్చిదిద్దాలనుకొనే ఒక వ్యాసకర్తగాని, తన సంభాషణను తప్పుపట్టటానికి కూడ వీలులేకుండ సాధారణంగా పటిష్ఠంగా మాటాడాలనుకునే ఒక వక్తగాని, దశదిశలా వెల్లివిరిసేలా చెప్పాలనుకునే ఒక కవిగాని, కథానికా, నవల, కథారచయితగాని మరెవ్వరైనా సరే తన వాగ్ధోరణిని పండించు కోవాలనుకునే ఎటువంటి వ్యక్తి అయినా సరే ఈ గ్రంథంలోని అన్నింటినీ కాకపోయినా కొన్నిటినైనా కంఠగతం చేసుకొనగలిగితే కీర్తిధనం హస్తగతమైనట్లే - భాషా సౌలభ్యం కరతలామలకమైనట్లే అదే ఉద్దేశంతో భాషలో పరిపక్వతా జ్ఞానాన్ని చక్కగా అందించాలనే సద్భావనతోనే ఈ సూక్తి "సుగంధాల"ను పరిమళభరితంగా మీ కందించాలనే మా తపన - తాపత్రయం - ఆశయం - పఠనమాత్రాననే ఫలితాన్ని పొందండి-

పొద్దున్నే చదివిన శ్లోక భావంతోనే
పొద్దుగ్రుంకే వరకూ ఆనందాన్ని అనుభవించండి.

-నాగనేని లీలాప్రసాద్



# నిత్యసత్యాలు

1. **ఆలస్యం హిమనుష్యాణాం**
   **శరీరస్థో మహారిపుః ।**
   **నాస్త్యుద్యమ సమోబంధుః**
   **కృత్వాయం నావసీదతి ॥**

*బద్ధకము మానవులకు తమ శరీరములో ఉన్న పెద్ద శత్రువు. ప్రయత్నము చేయు గుణమే బంధువు. దానితో సమానమైనది లేదు – ప్రయత్నము చేయువాడు (ఎన్నటికి) కష్టాన్ని పొందదు.*

2. **దుర్జనేన సమమం వైరం**
   **ప్రీతించాపినకారయేత్ ।**
   **ఉష్ణోదహతి చాంగారః**
   **శీతః కృష్ణాయతే కరం ॥**

*దుర్జనులతో వైరాన్ని గాని ప్రేమనుగాని చేయరాదు – బొగ్గులను చల్లగా ఉన్నప్పుడు తాకితే చేతులను నల్లబరుస్తాయి – వేడిగా ఉన్నప్పుడు ముట్టుకుంటే చేతులను కాలుస్తాయి.*

**3. అగ్నిహోత్రం గృహంక్షేత్రం**
**గర్భిణీం వృద్ధ బాలకా ।**
**రిక్తహస్తేన నోపేయాత్**
**రాజానం దైవతం గురుమ్ ॥**

*అగ్నిహోత్రము వద్దకు, స్వంతయింటికి, పుణ్యక్షేత్రానికి గర్భిణీస్త్రీల సమక్షానికి, ముసలివారి వద్దకు, రాజుగారు గురువుగారు, దేవుని వద్దకు వట్టిచేతులతో పోరాదు.*

**4. ఆహార నిద్రామైథునాని**
**సామాన్యమేతత్పశుభిర్నరాణాం ।**
**జ్ఞానంహితేషామధికోవిశేషః**
**జ్ఞానేన హీనా పశుభిస్సమానాః॥**

*పశువులకు– నరులకు ఆహార నిద్రాభయమైధునాలనే లక్షణాలు సామాన్యం – కాని జ్ఞానం అనేదే మానవులకు ముఖ్యం. మానవులలో ఆ జ్ఞానగుణం లోపిస్తే అటువంటి మానవులు పశువులతో సమానము.*

**5. అతిపరిచయాదవజ్ఞా**
**సంతతగమనాదరో భవతి ।**
**మలయేభిల్ల పురంధ్రీ**
**చందన తరుకాష్ఠమింధనం కురుతే ॥**

*అతిపరిచయం వల్ల తేలికభావం, ఎల్లప్పుడు రాకపోకలు జరిపితే అనాదరం లభిస్తుంది. మలయపర్వతంపైన (ఎక్కడపడితే అక్కడే) గంధపువృక్షాలు ఉంటాయి – కాబట్టే భిల్లకాంతలు ఆ గంధపుకట్టెలనే వంటచెరకుగా ఉపయోగించుకుంటారుగదా ...*

**6. అసారే భూతే సంసారే**
**సారభూతా నితంబినీ ।**
**ఇతి సంచిత్త్యైవ శంభుః**
**అర్ధాంగే కామినీం దదౌ ॥**

*నిస్సారమైన సంసారమునందు సర్వసుఖాలను అందించేది భార్యయే. దీనిని ఆలోచించియే కాబోలు శివుడు తన భార్యకు ఆయన శరీరంలోనే సగభాగమిచ్చి అర్ధాంగిగా గౌరవించాడట...*

7. **ఉత్సవే వ్యసనే చైవ**
**దుర్భిక్షే రాష్ట్ర విప్లవే ।**
**రాజద్వారే శ్మశానేచ**
**యస్తిష్ఠతి సబాంధవాః ॥**

ఉత్సవములందు, కష్టములందు, కఱువులయందు, తిరుగుబాటుల సమయాన రాజుగారి యొదుట, శ్మశానములయందు తనకు తోడుగా నిలబడినవాడే నిజమైన బంధువు.

8. **కిమప్యస్తి స్వభావేన**
**సుందరం వాప్యసుందరం ।**
**యదేవరోచతే యస్మై**
**భవేత్తత్తస్యసుందరం ॥**

స్వభావ సిద్ధంగా ఇది అందమైంది. ఇది వికారమైంది అంటూ ఏదీ ఉండదు– ఎవరికి ఏది ఇష్టం అనిపిస్తుందో అదే అతనికి అత్యంత అందమైనట్టిది.

9. **ఆత్మజ్ఞానాత్ యదివామోహాత్**
**కృత్వాకర్మ విగర్హితం ।**
**తస్మాద్విముక్తి మన్విచ్ఛన్**
**ద్వితీయం న సమాచరేత్ ॥**

అజ్ఞానముచేగాని, వ్యామోహంచేగాని తాను చేసిన పాపపు పనిని గూర్చి ఏమరుపాటు తగదు – అటువంటి పాపము నుండి విముక్తిని అన్వేషిస్తూ మరల రెండవ పర్యాయము ఆ పనిని చేయకుండటమే ఉత్తమమైన మార్గము.

10. **అహో ప్రకృతి సాదృశ్యమ్**
**మర్దలస్య ఖలస్యచ ।**
**యావన్ముఖగతం పిండమ్**
**తావన్మధుర భాషణమ్ ॥**

మద్దెలకు నీచునకు నోటికి ముద్దను అందించినంత సేపే మధురంగా మాటాడతారు– ఆ తరువాత మద్దెలది ఓటుమోత నీచునిది ఘాటుమాట – ఇద్దరి గుణాలు సమానం.

**11. అభ్యాసానుసారిణీ విద్యా**
**బుద్ధిః కర్మానుసారిణీ ।**
**ఉద్యోగాను సారీ లక్ష్మీ**
**ఫలం భాగ్యానుసారిణీ ॥**

*అభ్యాసాన్ని బట్టే విద్య – కర్మను బట్టే బుద్ధి–ఉద్యోగాన్ని బట్టే సంపద – అదృష్టాన్ని బట్టే ఫలితం ఉంటుంది.*

**12. ఆరంభగుర్వీ క్షయిణీ క్రమ్రేణ**
**లఘ్వీపురా వృద్ధిముపైతి పశ్చాత్ ।**
**దినస్య పూర్వార్థ పరార్థ భిన్నా**
**ఛాయైవ మైత్రీఖలు సజ్జనానాం ॥**

*దుర్జనుల స్నేహం ప్రాతఃకాలపు నీడవలె విస్తారంగ ఉండి క్రమక్రమంగా క్షీణించి పోతుంది. సజ్జనుల స్నేహం సాయంకాలపు నీడవలె చిన్నదిగా ఉండి క్రమక్రమంగా వృద్ధి పొందుతూ ఉంటుందట...*

**13. అకరుణత్వ మకారణ విగ్రహః**
**పరధనే పరయోషితచ స్పృహా ।**
**సుజన బంధుజనేషు సహిష్ణుతా**
**ప్రకృతి సిద్ధమిదం హి దురాత్మనాం॥**

*దయలేకపోవటం, అకారణ విరోధం, పరుల ధనమునందు, పరాయి స్త్రీల యందును కోరిక కలిగి ఉండటం, సజ్జనుల బంధువుల యెడల కూడ ఓర్పు లేకుండటం – అనేది దుర్జనులైన వారికి స్వభావ సిద్ధమైన గుణములు.*

**14. అజ్ఞః సుఖమారాధ్యః**
**సుఖతరమారాధ్యే విశేషజ్ఞః ।**
**జ్ఞానలవ దుర్విదగ్ధం**
**బ్రహ్మాపినరం నరంజయతి ॥**

*ఏమీ తెలియనివానికి అతి సులభంగా వివరించవచ్చు. పూర్తిగా తెలిసినవానికి వివరించవలసిన అవసరమే లేకుండా చెప్పవచ్చు. కాని తెలిసీ తెలియని వారికి నచ్చజెప్పాలంటే బ్రహ్మదేవునికి కూడ సాధ్యంకాదట...*

**15. అర్థాతురాణాం నగురుర్నబంధుః**
**కామాతురాణాం నభయం నలజ్జా ।**
**విద్యాతురాణాం నసుఖం ననిద్రా**
**క్షుధాతురాణాం నరుచిర్నపక్వమ్ ॥**

*ధనం కావాలనుకున్నవాడు గురువు - బంధువు అనికూడా ఆలోచించకుండగ అడుగుతాడట–కామాతురుడైనవాడు సిగ్గు–భయం వదలేస్తాడట - విద్యార్జనేముఖ్యంగా పెట్టుకున్నవానికి సుఖం–నిద్ర ఉండదట - ఆకలితో నకనకలాడుతూ భోజనం చేయాలని కోరిక ఉన్నవానికి ఉడికిందా!లేదా! రుచిగా ఉందా లేదా అనేవి ఏమీ ఆలోచించడట...*

**16. యధాకాష్టంచ కాష్టంచ**
**సమేయాతాం మహార్ణవే ।**
**సమేత్యచ వ్యపేయాతాం**
**కాలమాసాద్యకంచన ॥**

*సముద్రంలో ఒకకట్టె మరియొక కట్టెతో కలిసి కొట్టుకుపోతూ కొంత దూరం పోగాపోగా విడిపోతూ ఉంటాయి. (అలాగే భార్యాపుత్రాదులు కలిసి జీవిస్తూనే కాలక్రమంలో విడిపోతూ ఉంటారు - అనుదానికిది ఉపమానం).*

**17. అనభ్యాసేన విషం శాస్త్రం**
**అజీర్ణే భోజనం విషం ।**
**దరిద్రస్య విషం గోష్ఠి**
**వృద్ధస్య తరుణీవిషమ్ ॥**

*అభ్యాసంలేని శాస్త్రం, అజీర్ణంతో ఉన్న సమయాన భోజనం, దరిద్రునకు ఉపన్యాసములు, వృద్ధునకు పడుచు పెండ్లాము - విషంతో సమానము.*

**18. అకించనస్య దాంతస్య**
**శాంతస్య సమచేతనః ।**
**సదా సంతుష్ట మనసః**
**సర్వా సుఖమయా దిశా ॥**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Nitya+Satyalu**

* * *